# సతీసావిత్రికథ

"సావిత్రీ! ఏమ్ సావిత్రీ. నిన్నే యెక్కడున్నావ్?"

"అబ్బబ్బ. ఏమిటండీ ఆ కేకలు. ఇదిగో వచ్చేస్తున్నా. ఒక్కక్షణం"

"ఛ, ఛ! పిల్చిన వెంటనే వచ్చే అలవాటు వుండేదు స్తేకదా!"

అసహనంగా భర్త చిరాకు పడటంతో తడిచేయి కొంగుకు తుడుచుకుంటూ వచ్చింది సావిత్రి. "ఊఁ వచ్చేను. ఏం కావాలి?" అంది.

"పిల్చిన గంటకి రావడం" నా పెన్నెక్కడా కన్పించదేం? ఎక్కడ వుంది?" కోపంగా భార్యమీద విరుచుకు పడ్డాడు శంకరం.

"నాకేం తెల్సు? యెక్కడ పెట్టుకున్నారో యేమో"?

"ఓహో. అ సమాధానం చెబుతావనా నిన్ను పిల్చి అడిగింది. ఎక్కడ వుందో చూసిన్వలేవూ! అలా తేభ్యమొహమల్లే చూడకపోతేను."

సావిత్రికి వెంటనే ముఖంలో ప్రసన్నత మాయమయిపోయింది. దాని స్థానే నీలినీడ లాక్రమించుకున్నాయి. తన ముఖం గురించి మాట్లాడితే యెంత సంతోషంగా వున్నదైనా తనకి బాధ వచ్చేస్తుంది. భర్త నిజంగానే కోపంగా వున్నాడు. మారు మాట్లాడక పెన్నువెతకసాగింది. డ్రాయర్ సొరుగు..... అలమారులో, పుస్తకాల షెల్ఫులో .... ఊఁ హూ. యెక్కడా కనబడందే....

"ఏం? ఎక్కడా? కనబడలేదూ! అవతల నా ఆఫీసుకు "టైం" అవుతోంది. తొందరగా వెతికియ్యి. ఛీ. ఛీ. ఏం కొంపో. ఒక్క వస్తువు పెట్టినచోట పెట్టినట్లుండి చావదు. ఇల్లంతా రాజ్యం చేస్తూంటాయి. సమ

అయ్యగారి వెంకటసత్యవతి

యానికి ఒక్కటీ కనిపించేద్వదు." అని చిందులు త్రొక్కుతూ హాలులో పచార్లు చేయసాగేడు శంకరం. సావిత్రి మెల్లగా భర్త దగ్గరకివచ్చి భయం భయంగా "అంతా వెతికేను, ఎక్కడా దొరకలేదు. మీరు కూడ కొద్దిగా వెతకండి" అంది

దాంతో శంకరం కోపం తారస్థాయి నందుకొంది." నీ కెందుకు కని పిస్తుంది? సరిగ్గా చూస్తేగా. ఒయ్యారం వొలకబోసేసరికి అవుతుంది "టైం" అంటాను. ఆ మొహం చూడరాదూ? దరిద్రం ఓడుతూ! వెళ్ళవతలకి. ఇంకా యిక్కడే నిలబడ్డావేం?" భర్త కసరడంతో వస్తున్న యేడ్పును దిగ మింగుతూ లోపలికివెళ్ళి తిరిగి వెదక సాగింది, ఆఖరికెలాగైయితేనేం పడగ్గదిలో శంకరం కోటుకి తగల్చబడి వున్న పెన్నుచూసి గబగబా తీసి భర్తతో "ఇదిగో మీ పెన్ను మీకోటు జేబుకుంది" అని యిచ్చేసి అక్కడ ఒక్కక్షణం నిలువక లోపలికి వెళ్ళి పోయింది.

భర్త సైకిల్ తీసుకుని ఆఫీసుకి వెళ్ళిపోయినట్లు గ్రహించి హాలులో కొకసారి తొంగిచూసింది తలుపులు బార్లా తీసవున్నాయి. శంకరం వెళ్ళి పోయాడు. వీధి తలుపు వేసి వంటింట్లో అన్నీ సవరించసాగింది. రోజులా తన కిష్టాత వెంటనే భోజనం చేయ బుద్దికాలేదు. దుంఖం కంఠంలో పొడుకు పోసాగింది. వంటింటితలుపు వేసి పడగ్గదిలో మంచంమీద వాలి పోయి తనివి తీరా యేడ్చింది. అప్ప టికి మనస్సు కొంత తెరిపిన పడ డంతో భర్త ప్రవర్తన గురించి ఆలో చించ సాగింది.

శంకరం తనపెండ్లయిన క్రొత్తలో యెంతో, ప్రేమగా, అనురాగంతో చూచేవారు. తను అప్సరస గాక పోయినా అందంగా వుంటుందనే అనే వారు అందరూ. తల్లిదండ్రులు కరు వయినప్పటికీ పెద్దన్నయ్య వదినల ఆదరణలో తనకాలోటే కన్పించలేదు. అవి తను ఎస్. ఎల్. సి. చదువు తున్న రోజులు. చిన్నన్నయ్యతో తరచూ శంకరం అనే స్నేహితుడు వస్తూండేవాడు. ఎందుకో సావిత్రికి అతన్ని చూసినప్పుడల్లా ఒక విధమైన సిగ్గు, సంతోషం పరుగులెత్తేవి. ఎవ రైనా "శంకరం" అన్న పేరెత్తితే చాలు తన గుండె వేగంగా కొట్టు కునేది. ఆరోజు తనకింకా జ్ఞాపకం మూడేళ్ళయింది యిప్పటికి. ఆఖరి పరీక్ష వ్రాసి యింటికొస్తోంది తను. దారిలో అతను యెదు రయి "యెలా వ్రాశారు? ఎగ్జామ్స్" అని చిరునవ్వుతో పలకరించటంతో తనకి అడుగులు తడబడి మాటరాలేదు. "మిమ్మల్నే" తిరిగి ప్రశ్నించడంతో బలవంతాన నోరు పెగల్చుకుని "బాగానే వ్రాశాను" అని యెలాగో అనేసింది. సైకిల్ నడిపించుకుంటూ

తన ప్రక్కగా నడుస్తూ వస్తున్న అతన్ని చూసేసరికి గుండెదడదడ కొట్టుకోసాగింది. అది సంతోషమో, భయమో తనకే తెలీదు. సరాసరి యింటికి వచ్చి "ప్రభాకర్" అని పిల్చాడు. గదిలోంచే "రారా, శంకరం అన్న చిన్నన్నయ్య కేకకి లోపలికి వచ్చి "మీ చెల్లెలు యెగ్జామ్స్ అయిపోయినట్టున్నాయ్. నెంబరెంతరా ? నోట్ చేసుకోవచ్చా" అడుగుతున్న అతని కంఠం వినేసరికి లోపలికి పారిపోయింది తను. పెద్ద ఆస్తిపాస్తులేం లేవు తమకి. ఏదో అన్నగార్ల రెక్కలపై ఆధారపడివుంది, కుటుంబమంతా. తనే ఆడపిల్లల్లో కల్లా పెద్దది. తన తర్వాత చెల్లెలు విశాల ఫోర్తుఫారం చదువుతోంది. తనకంటే విశాల కొద్దిగా ఛాయతక్కువయినా కళగల మొహమే, విశాల తర్వాత రాజేశ్వరరావు. సెకండ్ ఫారం చదువుతున్నాడు సంసారం యింకా ఓకొలిక్కి రాకుండానే బాధ్యతంతా పెద్దన్నయ్య మధుసూధనం నెత్తినపెట్టి తల్లీ, దండ్రులు యీ లోకాన్నే వదిలిపోయారు.

"సావిత్రీ! ఇలారా! "చిన్నన్నయ్య పిలుపుకి భయం భయంగా గదిలోకి అడుగుపెట్టింది తను. "ఇవాల్టి పేపర్ యిలా పట్రా: శంకరం చూస్తాడుట." ప్రభాకర్ అనడంతో తెచ్చి యిచ్చింది. వెళ్ళిపోతున్న చెల్లెల్ని వుద్దేశించి "కూర్చో వెళ్ళిపోతావేం" అన్నాడు ప్రభాకర్. సిగ్గుతో ముడుచుకుపోయి అక్కడున్న యింకో కుర్చీలో



కూర్చుందితను. అంతవరకూ శంకరం తననే చూస్తున్నాడని ఓరకంట గమనిస్తూ వుంది.

"చదువుకుంటున్న మీకింత సిగ్గయితే యెలా ?" అతని ప్రశ్నతో మొట్టమొదటిసారిగ బెదురుతూ అతన్ని చూసింది. నవ్వుతూ తన కళ్ళలోకే చూస్తున్న అతన్ని చూసేసరికి చటుక్కున తలదించేసుకుంది తను. "మీకింకా చదువుకోవాలని వుందా ? తర్వాత యేమి చేద్దామనుకుంటున్నారు ??" అని అతనే ప్రశ్నించడంతో "యితని కెందుకూ మధ్య. తనేంచేస్తే యితని కేం ?" అని మనసులో అనుకుంటూ అన్నగారి కేసి చిరుకోపంతో చూసింది. తనకేమీ పట్టనట్టు మామూలుగా

ఫ్రెండ్ కేసి చూస్తున్న అన్నగార్ని చూడడ తో యిక తప్పదనుకొని "ఇంకా చదవాలనే వుంది కాని ఇంక చదువు చదువుకోలేదండి. వదినకు సాయం చేస్తూ యింట్లోనే వుంటాను" అన తంతో అన్నయ్య ముఖం వికసించడం అతను కూడ తృప్తిగా చూడటం గమనించింది తను. సరే. లోపలికి వెళితే వెళ్ళవే" అన్నయ్య మాటలతో యిహతను కొచ్చేసి హమ్మయ్య' అని మనస్సులో అనుకుంటూ స్వేచ్ఛగా వూపిరి పీల్చుకుంది. ఆ తర్వాత నాల్గు రోజులు పోయాక అనుకుంట. తను సన్నజాజిపూలు ముందేసుకుని మాల కడుతోంది. పెద్దన్నయ్య పిలవడంతో కడుతున్న మాల అక్కడే వదేసి ఛెంగున అన్నగారి దగ్గరికి వెళ్ళింది. అక్కడ యింకా చిన్నన్నయ్య, వదిన కూడ వుండి తన రాక కోసమే నిరీక్షిస్తున్నట్లు వున్నవారిని చూచేసరికి "యేమిటో విశేషం" అంటూ తను వారి ప్రక్కగా వెళ్ళి కూర్చొంది. ఆ గదిలోనే బోమ్మలాగా ఆడుకుంటున్న లత, రమేష్లను" మీరు బయటకు పోయి ఆడుకోండర్రా. ఇంట్లో యేమిటి ఆటలు" అని వదిన కసరడంతో బయటకి గెంతేసేరు వాళ్ళు యెప్పుడు బయటికి పోమ్మంటారా పోదామా అని యెదురు చూస్తున్నట్లు.

"సావిత్రి నీ చదువింక యింతటితో ముగిసినట్లేనమ్మా! చదువుకి కొలం బద్దంటూలేదు. నిన్ను కాలేజీలో చేర్పించేటంత స్తోమత నాకు లేదమ్మా! మన ఆర్థిక పరిస్థితంతా నీకు తెల్సున్న సంగతే....

ఇంకా యేమో చెప్పబోతున్న అన్నగారి మాటలకి మధ్యలోనే అడ్డొచ్చి "లేదు అన్నయ్యా! ఇంత వరకు చదివింది చాలు. యింకా పై చదువులు చదవాలని నేననుకోడం లేదు. నాకుకూడ పెద్ద ఆశలేం లేవు అన్నయ్యా!" అంది ప్రేమతో, చెల్లెలి మాటలకి మధుసూదనం యెంతో సంతోషించి "నాకు తెలుసు తల్లీ! నీవెంతో మంచిదానివని, పరిస్థితుల సర్దం చేసుకోగలవని. ఇంత చిన్న వయస్సులోనే కష్ట సుఖాలవి యెవరు గుర్తిస్తారమ్మా. సరే ఇంకో ముఖ్య విషయం నిన్నడగాలి తల్లీ. ఆడపిల్లలకి ముఖ్యంగా నిర్వర్తించాల్సిన కర్తవ్యం వివాహం. దాన్ని అమ్మా, నాన్న నాపై వదిలేసి వారి దారి వారు చూసుకున్నారు తల్లి. ఇప్పుడు నీకెంత త్వరలో పెండ్లి చేస్తే అంత మంచిదని, ఒక బాధ్యత తీరు తుందని అనుకుంటున్నాను. కనుక అసలు విషయం విను తల్లి! నీకు శంకరం ఎలా వున్నాడు? నచ్చాడా! సిగ్గుపడక చెప్పమ్మా!" అన్నగారు యెత్తిన యీ హఠాత్సంభాషణకి తబ్బిబ్బయి, మాట్లాడలేక తలవొంచుకుంది సిగ్గుతో. ముఖం చూస్తే తెలియడం లేదూ! వేరే అడగాలా....! చూడండి

యెంత కందగడ్డయి పోయిందో ఆ ముఖం. నేను మొదట్నించీ చూస్తూనే వున్నాను. శంకరం పేరెత్తితే చాలు యెన్ని మెలికలు తిరిగిపోతుందో ఒయ్యారి. మా శంకరం తమ్ముడ్ని యీవిడ సొంతం చేసుకోవాలని చూస్తోందని నాకెప్పుడో తెల్సు" అని వదిన వేళాకోళం చేయడంతో "పో వదినా! నీ వెప్పుడూ ఇంతే" అంటూ సిగ్గుతో నవ్వుకుంటూ అక్కడ్నించి పారిపోయింది తను. ఫలితం ఆవేసంగి శలవులలోనే తను శంకరం భార్యగా అయిపోయింది. రెండు సంవత్సరాలు రెండు క్షణాల్లా గడిచిపోయాయి. అత్తమామలు కూడ తనని యెంతో మెచ్చుకున్నారు. "పని పాట్లు తెలుసున్న పిల్లమ్మా మా కోడలు. ఏమో అనుకున్నాంగాని మొత్తానికి మంచి పిల్లనే వెతుక్కున్నాడు మా శంకరుడు" అని ప్రక్కింటావిడతో ముచ్చటిస్తున్న అత్తగారికి సమాధానంగా "యింకా నెమ్మదిగా అంటావేమమ్మా వదినా! ఒక్కగా నొక్క కొడుకుని గన్న నీకు నచ్చిన కోడలు, బంగారి బొమ్మ రావడం యెంత అదృష్టం చేసుకుంటేనూ....!" సాగదీసింది ప్రక్కింటావిడ. "లేకపోతే...., అబ్బాయి చెప్పిన వెంటనే ఒప్పేసుకున్న దెందుకనుకున్నారూ....! పిల్ల లక్ష్మిలా వుందనేగా!" తిరిగి అత్తగారు తనఅందాన్ని పొగుడ్తుండడంతో తను సిగ్గు దొంతరే అయి లోపలికి వెళ్ళిపోయింది. "ఏమ్ పిల్లా! వున్న మాటంటే అంత వులుకెందుకూ ...! యిలా పరిగెత్తు కొచ్చావు" అని జడ పట్టుకు లాగి తనని కౌగిలిలో బంధించేసి పెదవులపై చుంబిస్తున్న భర్త కౌగిలిని అతికష్టంపై విడిపించుకుని "బాగుంది వరుస. ఎవరైనా చూస్తే" అని మెల్లగా అంది తను. ఆతను తిరిగి పైటకొంగు పట్టుకులాగి చెవిలో రహస్యంగా "యెవరూ చూడకపోతే ఫరవాలేదన్న మాట" అని గుసగుసలాడడంతో విదిల్చుకొని వెక్కిరిస్తూ వంటింట్లోకి వెళ్ళిపోయింది తను. అలా భర్త ప్రేమానురాగాలతో రోజులు క్షణాల్లా గడిచిపోయాయి. ఉద్యోగరీత్యా వేరేవూరిలో వేరింటి కాపురం పెట్టవల్సొచ్చింది. ఎప్పుడూ తన కొంగు పట్టుకొని వెనకే తిరుగుతూ, తన పనులకడ్డం వస్తూ చిన్న పిల్లాడిలా మారాంచేస్తున్నభర్తనిచూసి మురిసిపోయిందితనంతటిఅదృష్టవంతురాలు లేదని భావిస్తూ, కాని .... కాని కాలం యెప్పుడూ ఒక్క మాదిరిగా వుండదు. ఆర్నెల్లక్రితం ఒక రోజు తనకి విపరీతంగా నాల్గురోజులు జ్వరం రావడం, అది తీవ్ర రూపం దాల్చి చివరికి మసూచిలోకి దింపడం జరగడంతో భర్తకంగారు పడిపోయి అత్తగార్ని పిలిపించారు. ఆ మసూచి నుండి తిరిగి బయటపడేనరికి యిరవై రోజులు పట్టింది. ఆ యిరవై రోజులూ

భర్త తనని అనుక్షణం కంటికి రెప్పలా చూస్తూ సేవచేయడంతో తన మనస్సు కృతజ్ఞతతో నిండి మూగబోయింది. తనూ, అత్తగారు యెంత చెప్పినా వినక ఆ యిరవై రోజులు భర్త ఆఫీసుకు శలవు పెట్టేయడంతో తన కళ్లు చెమర్చాయి తనపైగల అతని ప్రేమకి. మశూచినుండి బయటపడి నెమ్మదిగా కోలుకుంటున్న తను యిల్లంతా తిరగసాగింది. అలా తిరుగుతూ నిలువుటద్దంలో తన ప్రతిబింబం చూసుకున్న వెంటనే దిమ్మెరపోయింది. అద్దంలో కనిపించే ప్రతిబింబం తనదా! తనముఖం అంత అసహ్యంగా నల్లని మచ్చలతో వికృతంగా మారిపోయిందా! మరి శరీరంలో యెక్కడా అటువంటి మచ్చలు రాలేదేం? రాక రాక ముఖం మీదే రావాలా యింకెక్కడా స్థలం లేనట్టు? తనకి ఒక్కసారిగా యేడుపు వచ్చేసి దోసిట్లో ముఖం కప్పుకొని అక్కడే చతికిలపడి యేడ్వసాగింది నిశ్శబ్దంగా. ఎక్కెక్కి పడ్డానికి అత్తగారూ, భర్తా వచ్చి విషయం గ్రహించి తనని యెంతో ఓదార్చేరు. జబ్బుపడి లేచిన సంగతి తెల్సి చూడటానికి వచ్చిన అన్నయ్యలు, వదిన కూడ తనకెంతో నచ్చచెప్పారు బాధపడొద్దని. ఇవాళ వుండి రేపుపోయే అందం శాశ్వతంకాదు సావిత్రీ! మనస్సు ప్రధానం. అంతః సౌందర్యాన్ని మించిన అందం మరొకటిలేదు. ఏదీ... హాయిగా ఒక్కసారి నవ్వు....!" అని భర్త బుజ్జగించి ప్రేమతో ఒళ్లోకి లాక్కుంటూంటే తన మనస్సు తేలిపోసాగింది. ఎంత విశాలహృదయం తన భర్తది. ఏనాడో నోచుకున్న నోములపంట తన భర్త. ఎంతటి అదృష్టం చేసుకోబట్టి యిటువంటి వార్ని పొందగలిగింది. ఆ రాత్రంతా సంతోషంతో కృతజ్ఞతతో నిద్రే పట్టలేదు తనకు. భర్త చూపిస్తున్న ఆదరణలో తనముఖం సంగతే పట్టించుకోక యించుమించుగా మర్చేపోయింది. కాని యీ మధ్య తన భర్త ప్రవర్తనేమిటి యిలా మారిపోతోంది. రోజు రోజుకీ తనంటే అతనికి బొత్తిగా కిట్టడంలేదేం? తన పొడంటేనే యెందుకంత అసహ్యించుకుంటున్నాడు?? తనేం మాట్లాడబోయినా విసుగుదలతో అనవసరంగా తిడుతూ తన ముఖాన్ని వేలెత్తి చూపిస్తున్నాడేం??? భగవంతుడా....! ఆయనలో నిజంగానే మార్పు వస్తోందా! తనంటే రోత కలుగుతోందా ఆయనకి. తను బాధపడుతున్నప్పుడు లాలించి ఓదార్చిన భర్తేనా అకారణంగా తనని చీదరించుకుంటు

న్నది. ఇది యెప్పటికీ యిలాగే సాగుతూవుంటే తను భరించగలదా! ఆయన ప్రేమలేని జీవితం తన కెందుకు? అతని ప్రేమే కరువయిన పక్షంలో తనకింక యీ జీవితంతో పని లేదు. ఇది నిజం. ఆలోచన బరువులలో తల వేడెక్కిపోగా బాధతో కణతలు నొక్కుకో సాగింది. ఇంతలో "అమ్మగారూ! గిన్నెలెయ్యండి" అన్న పనిమనిషి పిలుపుకి వులిక్కిపడి దిగ్గున మంచంమీంచిలేచి గబ గబ కళ్ళు ఒత్తుకుని, ముఖం కడుక్కొని అద్దంలో తననోసారి చూసుకుంది. రేగిన జుట్టు, యేడ్చేడ్చి యెరుపెక్కిన కళ్ళు, వుబ్బెత్తుగా వాచినకనురెప్పలు, యెర్రగా కందిపోయిన ముక్కు, సన్నగా వణికే పెదాలతో తన రూపం తనకే వెగటు కల్గించింది.

"బేగెయ్యండమ్మా! యెండకి కాళ్ళు కాలిపోతున్నాయ్"

"అబ్బ. వస్తున్నానే. అరవకు." అని వంటింట్లో అంట్ల గిన్నెలు నీడ పట్టున బయటపడేసింది. ఒక గిన్నెలో అన్నం కూర, పులుసు యిస్తూ....

"వెంకమ్మా! యీ అన్నం ఇక్కడే తినేస్తావా? ఇంటికి పట్టుకుపోతావా??" అంది.

"ఈడే తినేత్తానమ్మా! ఇంటికాడకి సందేలకిగాని పోను"

"సర్లే, ఇక్కడ పెడుతున్నా. చూసుకో. కాకులు వస్తాయిసుమా" అని ఒక వారగా పెట్టడంతో అంట్లగిన్నెలు తోమబోతున్న వెంకమ్మ యెక్కువగా మిగిలిపోయిన అన్నం, కూర, పులుసులకేసి ఆశ్చర్యంగా చూసి సావిత్రి కేసి మార్చి మార్చి చూసింది.

"ఏటమ్మా అలాగున్నారియాల. ఒంటో బాగోలేదా?" అని అడిగేసింది వుండబట్టలేక.

"ఆ....కొద్దిగా తలపోటుగా వుంది లేవే!" అని సాధ్యమయినంతవరకు తన యేడ్చిన ముఖం దానికంట పడకూడదన్న భావంతో యింట్లో కొచ్చేసి పడుకొంది. కొద్దిసేపయింతర్వాత "గిన్నెలన్నీ లోన పెడ్తున్నానమ్మా! నే పోతున్నా! తలుపు యేసుకోండి" అంటున్న వెంకమ్మ కేకలకి లేచి వెళ్ళి తలుపేసి తిరిగి వచ్చిపడుకుంది. ఓ మూల ఆకలి దహించేస్తోం - భర్తచీత్కారం గురుకొచ్చి మాటి మాటికి కళ్ళల్లో నీరు రాసాగింది. నీరసంతో యెప్పుడు నిద్రపట్టేసిందో సావిత్రికే తెలియదు. తలుపు ధన్ ధన్ మని చప్పుడవడంతో గాభరాగాలేచి తలుపుతీసిచూస్తే యెదురు గుండా కోపంగా నిల్చుని వున్న భర్త.

"ఏం? అంతఒళ్ళుఎరుగని నిద్ర. పాడు నిద్ర. సాయంత్రం అయిదు గంటలయినా, తలుపులో మూల బిద్దలవుతున్నా తెలియకుండా." అని విసురుగా తనని తోసుకుంటూ లోపలికి

వచ్చేకాడు. ఏం మాటాడగలదు తను. మౌనంగా లోపలికి వెళ్ళి గబగబ ఉప్మా తయారుచేసి, కాఫీ కలిపి తీసుకు వచ్చింది. పేపరు చదువుకుంటున్న భర్తతో.... "తీసుకోండి. చల్లారి పోతుంది." అని ఉప్మాప్లేట్, కాఫీ గ్లాసు టీపాయ్ మీద పెట్టింది. ఒక్కసారి పేపర్లోంచి తలెత్తి సావిత్రి వంక చూసి టీపాయ్‌పై దృష్టి సారించాడు శంకరం. పొగలు గక్కుతున్న కాఫీ. జీడి పప్పు పలుకు లక్కడక్కడ కనిపిస్తున్న ఉప్మా చూసేసరికల్లా జిహ్వాలే చొచ్చినట్లయి పేపర్ మడిచి ప్రక్కకి పడేసి టిఫిన్‌ప్లేట్ అందుకుని తినసాగేడు. భర్త నీడంటేనే భయపడుతున్న సావిత్రి అక్కడ్నించి వెళ్ళబోయేసరికి "నీకేది? నువ్వుకూడ యిక్కడికే తెచ్చుకో" అన్న భర్త అనునయానికి కట్టలు తెంచుకొస్తున్న దుఃఖాన్ని మునిపంటితో ఆపి, తనూ టిఫిన్, కాఫీ తెచ్చుకొని భర్తకి కొంచెం దూరంలో కూర్చుంది. దుఃఖంతో పూడుకుపోయిన గొంతుకలోనికి వుప్మా దిగక నానా అవస్థపడసాగింది. క్రీగంట సావిత్రి అవస్థ గ్రహించిన శంకరం "సావిత్రీ! ఎందుకంతలా యేడ్చేవు? నేనేదో మనస్సు బాగోక యేదో తిట్టేనే అనుకో....అంతలా బాధపడాలా .. చెప్పు. ఆఫీసులో పనిచేసిన చికాకుతో యింటికొచ్చిన నాకు తలుపెంతకీ తీయకపోవడంతో కోపం వచ్చిందే



ఒకానొక విందు సందర్భంలో వెంకట్రావ్‌కి ఓ అందమైన నర్స్‌తో పరిచయ భాగ్యం కల్గింది. మాటల సందర్భంలో హుషారుగా వున్న సదరు వెంకట్రావ్ అన్నాడుగదా.

"ఈసారెప్పుడైనా ఆస్పత్రికెళ్ళే అవసరం వచ్చినప్పుడు తప్పకుండా మీరున్న ఆస్పత్రికే వస్తా"

దానికా చిన్నది నవ్వునాపుకుంటూ "మీరారాటవో ఎంతకావచ్చు. ఎందుకంటే నేనుంటున్నది. పురుళ్ళుపోసే హాస్పటల్లో" అని చెప్పింది. ...

బిత్తరపోయిన వెంకట్రావ్ క్వెశ్చన్‌మార్క్ ముఖం పెట్టాడు—

తప్ప నిన్ను బాధ పెట్టడం నాకు సరదా ..నా! ఇలా చూడు. కళ్ళెంత వాచిపోయాయో తెలుసా! లే తొందరగా ముఖం కడుక్కొని తయారవు. సినిమాకు పోదాం. చాలా కాలమైంది చూసి" అన్నాడు.

"మరి వంట ..ట యింకా కాలేదు" తడబడుతూ అంది,

"ఫర్వాలేదు. ఈ ఒక్క రోజుకీ హోటల్లో చేద్దాం. మరి తొందరగా తినేసెయ్. క్విక్" అని ఉత్సాహపరచడంతో ఉద్వేగంతో పడిపోయి గబగబ తినడం కానిచ్చి లోపలికి వెళ్ళి అయిదు నిమిషాలలో ముస్తాబయింది. శంకరానికి యిష్టమయిన పల్చని బార్డర్ గల గులాబిరంగు చీర, అదే రంగు చోళీ వేసుకుని జడలో గులాబీలు పెట్టుకుని వచ్చింది. ఆ విధంగా సావిత్రిని చూడటంతో కొద్దిగా ఉల్లాసం తెచ్చిపెట్టుకున్న శంకరం మనస్సు చివుక్కుమంది. వెంటనే "యెక్కడకీ వెళ్ళొద్దు అందామనుకున్నవాడల్లా చిన్నబుచ్చుకుంటుందని ఆ ప్రయత్నం మానుకున్నాడు. మనఃచికాకం రాని క్రితం సావిత్రిని యీ విధంగా చూచినప్పుడు తన కళ్ళకి రతీదేవిలా కన్పించి ముద్దుల వర్షం కురిపించేవాడు. కాని యిప్పుడూ....ఆగండ్లు....గండ్లముఖం కొట్టొచ్చినట్లు కనబడి తననే అపహాస్యం చేస్తోంది. సినిమా చూస్తున్నాడన్నమాటేగాని ధ్యాసంతా యెప్పుడింటికి వెళ్ళిపోదామా అనే. ప్రక్కకి తిరిగి భార్యా ముఖంలోకి చూశాడు. సావిత్రి సినిమా చూడటంలో లీనమయిపోయింది. సినిమా వదిలేక" యెలా వుంది. ?' అని అడిగాడు శంకరం యేం మాట్లాడకపోతే బాగుండదని.

"బాగానే వుంది. మరి మీ కో" బొంగురుచేసి అడిగింది సావిత్రి.

"ఏమో" భర్తనుంచి ఆ సమాధానం రావటంతో తెల్లపోయింది.

ఈయన సినిమా చూడలేదా! లేక యెలావుందో తనకి చెప్పటం యిష్టం లేకా! అనుకొని పైకే అనేసింది. మీరు అసలుసినిమా చూశారా లేదా?" అంది.

ఆ ప్రశ్నకి శంకరం కొద్దిగా కలవరబడి దాన్ని కప్పిపుచ్చుతూ "చూడకేం, ఏమిటో అంత నచ్చలేదు" అన్నాడు. సావిత్రికి ఆ సమాధానం తృప్తి కల్గించలేదని గ్రహించి మౌనంగా హోటల్ కేసి దారితీశాడు. ఆ రాత్రి సావిత్రి మనస్సంతా ఫుల్లా సంతోషంది. తను పొరబడింది. తన భర్తకి తనపై ప్రేమ తగ్గలేదు. ఏదో చికాకువల్ల తిడితే తనే అనవసరంగా బాధపడి అతన్ని అపార్థం చేసుకుంది. ఇలా ఆలోచించుకుంటూ నిశ్చింతగా నిద్రపోయింది. కలతచెందిన మనస్సుతో నిద్రరాక అవస్థ పడుతున్న భర్తని ఆమె గమనించలేదు. ఆ తర్వాత నాల్గు


రోజులసరకు శంకరం ముభావంగానే వున్నాడు. సావిత్రిని పలకెత్తు మాటనక జాగ్రత్త పడ్డాడు. అలాగని అప్యాయంగా మాత్రం మాట్లాడలేదు. అయిదో రోజున యింక తన మనస్సంఘర్షణతో పోటీపడలేక తిరిగి బయట పడి పోయాడు. భోజన సమయంలో చారు రుచికరంగా లేకపోవడంతో "ఇది చారా! చింతపండు నీళ్ళా! ఛ... వెధవ్వంటలు. రుచీ పచీ లేక తినాలా.... పారేయాలనా? ఏకంగా గిన్నెడు చారు పెట్టేవు. కడివా కాటకనా?" .. నువ్వే తాగి అఘోరించు. పాడుకొంప. సుఖంలేదు ప్రాణానికి" అని గట్టిగా అరుస్తూ తింటున్న కంచాన్ని విసిరికొట్టి అక్కడ్నించి లేచి వెళ్ళిపోయాడు.

అనుకోని యీ హఠాత్పరిణామానికి బిత్తరపోయి ప్రాణాలరచేత పట్టుకొని భయం భయంగా భర్తకేసి చూసింది. అదే క్షణంలో భర్త తనకేసి చూసిన నిరసన చూపుకి తన ప్రాణం యింకా యెందుకు పోలేదా భగవాన్! అని మెల్లగా యేడ్వసాగింది. "నీకంత యేడ్వాలని మనస్సుగా వుంటే యెక్కడికైనా పోయి తీరుబడిగా యేడ్వు. అంతేగాని నా యింట్లో యీ యేడుపులు, పెడబొబ్బలు పనికిరావు. చాలాగకపోతే ఏదో ఒకటి చెయ్యి సిగ్గులేకపోతే సరి మొహానికి" అని ఎంత హడావిడిగా వచ్చాడో అంత హడావిడిగా దూసుకుపోయాడు

సావిత్రి మనస్సు మొద్దుబారిపోయింది. అవును. ఆయన పూర్తిగా మారి పోయారు. ఇందులో సందేహంలేదు. తనేమి పొరపాటు పడలేదు. దీనికంతటికీ కారణం అతను మాటిమాటికీ గుర్తు చేసే తన ముఖమే. అతని యెదురుగా తను తిరుగుతున్నాళ్ళు తనకీ తిట్లు తప్పవు. భగవంతుడిచ్చిన శాపమేగాక భర్తనుండి తనకీ దీవెనలు కూడానా! ఎందుకు తనకీ శిక్ష? తనేం పాపం చేసిందని?? ఆతని వైఖరి విషమించి యింకా దారుణంగా ప్రవర్తించకుండానే తనీ లోకంనుండి నిష్క్రమించాలి. అదే తనకు శరణ్యం. అలా నిశ్చయించుకొని భర్త ఆఫీసుకు వెళ్ళాక అతని పెట్టెలు, బీరువా, డ్రాయరు సొరుగు అన్నీ వెతక సాగింది. తనకి కావల్సిన వస్తువు కోసం. అది దొరకడంతో తలుపు వేసేసి దడదడ కొట్టుకుంటున్న హృదయంతో అతని డైరీలోని పేజీలు త్రిప్పసాగింది. హఠాత్తుగా ఒక పేజీ దగ్గర ఆగిపోయింది. అందులో "సావిత్రి - ఏరికోరి చేసుకున్న అందమైన పిల్ల. కాని విధి వక్రించింది. దురదృష్టం తనని వెక్కిరించింది. ఫలితం తన భార్యామణి సావిత్రి అందవిహీనంగా అయిపోయింది. అయినా

యెలాగో సర్దుకుపోగల్గుతున్నాను. ఆమెని చూస్తోంటే జాలేస్తోంది" కన్నీరు తిరిగింది సావిత్రికి. ఇంకా పేజీలు తిప్పిచూసింది. ఒక పేజీలోని విషయాలు చదివిన సావిత్రికి కాళ్ళ క్రింద భూమి తిరుగుతున్నట్లు భావించి కుప్ప కూలిపోయింది. "సావిత్రింటే నా కసహ్యం పుడుతోందెందుకు ? దానిని కప్పిపుచ్చి ప్రేమగా వుండాలని కనీసం నటించాలన్న తన తాపత్రయం అంతా వృధా అవుతోంది. ఆమెని మనసారా ప్రేమించలేక పోతున్నాను. ఆ ముఖాన్ని రెండు చేతులతో దగ్గరికి తీసుకొని ప్రేమతో ఆవేశంగా ముద్దు పెట్టుకోలేకపోతున్నాను. అలా వూహించుకుంటేనే యేదో కంపరం పుట్టుకొచ్చి వికారం కల్గజేస్తోంది. ఇదంతా తన బలహీనతవల్లనే కదా. ఆమె ఎదురుగుండా లేనప్పుడు యేవేవో వూహించుకొని, ఆమెని సంతోష పెట్టాలన్న ఆలోచనలతో యెంతో ఆవేశం రావడం, తీరా ఆమెని చూసిన వెంటనే చప్పగా చల్లారిపోతున్నాను. తనవల్ల కావటంలేదు ప్రేమగా వుండడం భగవంతుడా ! ఎందుకు నాకీ నరకం సృష్టించావు ? నాలో యెందుకీ బలహీనత జనిస్తోంది ? ? మనిషికి బాహ్య అందమేనా ప్రధానం ? ? ? ఎన్నో కబుర్లు చెప్పిన తనేనా నిజమైన పరిస్థితి వచ్చినప్పుడు జారుకుంటున్నది. ఆమెతో నేనీ జన్మకి తృప్తిగా మాట్లాడగలనా ? చివరికి మా సంసారం యేగతి పడ్తుంది ? ఇన్నీ చెలరేగుతున్న నా భావాలని యేమాత్రం పసిగట్టినా ఆ సున్నిత హృదయం తట్టుకోగల్గుతుందా ? పాపం ! ఆమె మాత్రం యేమి చేయగలదు ? తననుండి ఒక్క మధుర వాక్కును వింటేనే ఎగిరి గంతేస్తుంది. పిచ్చిపిల్ల. అటువంటి ఆమెకి తనెలా ద్రోహం చేయగలడు ? అలాగని .. ఆమెతో మునుపటిలా .తనుండలేడు. దీన్నుంచి తనకెప్పుడు విముక్తి ? ఈ జన్మలో తను తిరిగి సంతోషంగా గడిపే దినాలున్నా . యా ప్రభూ ! ".

చప్పున డైరీ మూసేసి. ఒక దృఢ నిశ్చయానికి వచ్చేసింది సావిత్రి. బాహ్య సౌందర్యానికి ప్రాధాన్యత యిచ్చే ఈ లోకంలో తన కిక పని తీరిపోయింది. శంకరంతో తన కాపురం అధ్యాయం ముగిసిపోయింది. తను చచ్చిపోతే తిరిగి శంకరం ఓ చక్కని చుక్కకి భర్తయిపోతాడు త్వరలో. అప్పుడు - అప్పుడు యెంతో సంతోషంగా కాలం గడుపుతాడు. పోనీ అతనైనా సుఖంగా వుండడమే తనకి కావల్సింది. అతన్ని కష్టపెడుతూ తను వెలిగించే రాచకార్యమేముంది గనక ? భగవంతుడు తననోవిధంగా మంచి చూపే చూశాడు. ఇంకా పిల్లల్ని ప్రసాదించలేదు. లేకుంటే అదో సమస్య యెదురై కూర్చునేది అనుకొని తలుపులు వేసేసి యుదతలకి వచ్చేసింది. ఇదే తన తీసి




తంలో చిట్టచివరిరోజు. సాయంత్రం ఒక్కసారంటే ఒక్కసారి ఆయన్ని చూసేస్తే యింక ఈ జన్మకి చాలు. తిరిగి తనకి జన్మంటూ ప్రసాదించకు ప్రభూ! చివరిసారిగా తన చేతివంట టిఫిన్ చేసి మరీ యీ లోకాన్ని విడిచి పోతాను. తన అత్తగారు వచ్చినప్పుడు ఆమెకి నిద్రరాకపోతే తెప్పించిన నిద్రమాత్రలు యింట్లో వుండనే వున్నాయి. ఇలా ఆలోచించుకుని పనులన్నీ ముగించేసి పతిదేవుని రాకకై యెదురుచూస్తూ కూర్చుంది సావిత్రి. తలలో సన్నజాజిపూలు పెట్టుకొని, తనకు నచ్చిన నైలెక్సు ఆకుపచ్చ జార్జరుతో వున్న తెల్లనిచీర. ఆకుపచ్చ రంగు బ్లవుజూ వేసుకొంది. క్షణాలు నిమిషాలుగాను, నిముషాలు గంటలుగాను మారిపోతోంది గని ఎక్కడా శంకరం వచ్చినజాడలేదు. గడియారం ఏడు గంటలు సమయం సూచిస్తోంది. ఎన్నడూ యింత ఆలస్యంగా రాలేదు. ఈరోజు యింత లేటయిందేమిటి చెప్మా! అనుకుంటూ కుర్చీలో వాలి కళ్ళుమూసుకుంది. అలా యెంతసేపు గడిచిందో తనకే తెలియదు. తన భుజాలెవరో పట్టి కుదుపుతున్నట్లయి కలవరపాటుతో కళ్ళు తెరచింది. తన కనులని తనే నమ్మలేకపోతోంది.

''సావిత్రీ! మనం అదృష్టవం

తులం సావిత్రీ. లేలే, నీకో శుభవార్త చెప్తాను" అని సంతోషంతో వెలిగిపోతున్న భర్త కన్నులలోకి "ఏమిటి" అన్నట్లు నిర్లిప్తంగా చూసింది.

"నీకో మందు పట్టుకొచ్చాను. అదేమిటో తెలుసా? చెప్పుకో చూద్దాం!" ఉత్సాహంగా మాట్లాడుతున్న భర్త వైఖరికి అయోమయంగా "నాకెలా తెలుస్తుందండీ? నాకు మందేమిటి?" అంది అర్థంగాక. "దీనికోసం ఎన్ని పాట్లు పడ్డాననుకున్నావ్? ఎంతమంది డాక్టర్లతో చర్చలు చేశాననుకున్నావ్? చివరకెలాగైతేనేం సాధించాను. చూడు సావిత్రీ! యీ క్రీమ్ పడుకోబోయేముందు ముఖానికి రాసుకుంటే నెల్లాళ్ళలో మామూలుగా అయిపోతుందట! నల్లని మచ్చలన్నీ మచ్చుకైనా కనబడవుట! కొద్దిగా చిన్న చిన్న గుంటలున్నా అవేమంత యెబ్బెట్టుగా కనిపించవు. నా సావిత్రీ! నా హృదయేశ్వరీ! నిన్ను తిరిగి మామూలుగా చేసుకొంటున్నాను. అదే నా కాంక్ష ఫలించింది. నా సావిత్రి తిరిగి బంగారు బొమ్మలా వుంటుంది!" అంటూ సావిత్రిని కౌగలించుకొని వూపిరి సలపనంతగా వుక్కిరిబిక్కిరి చేసేసి ముద్దులతో నింపేస్తున్న భర్తకేసి చూస్తూ— "యిది కలా నిజమా? అని నిర్ఘాంతపోయింది. ఆ వెంటనే భరించరాని సంతోషంతో వెక్కివెక్కి ఏడ్వసాగింది. శంకరం చలించిపోయి సావిత్రీ! ఏడుస్తున్నావా? నిన్ను నేను చాల కష్టపెట్టాను కదూ? నా మాటలతో నా చేతలతో నిన్ను హింసించాను. నేను ఒట్టి దుర్మార్గుణ్ణి సావిత్రీ దుర్మార్గుణ్ణి! నన్ను క్షమించవూ?" అని కంటినీరు తుడుస్తూ యింకా దగ్గరగా లాక్కుంటూ కళ్ళలోకి ప్రేమగా చూస్తున్న భర్తని యింక వుండబట్టలేక అడిగేసింది సావిత్రి — "ఏమండీ! నేను అందంగా వుంటేనే మీ ప్రేమకి అర్హురాలినా? లేకపోతే కాదన్న మాటేనా? ఎన్నటికీ మాసిపోక శాశ్వతంగా నిల్చే అంతస్సౌందర్యమే గొప్ప అన్న మీరే నన్ను అసహ్యించుకున్నారా? నిజం చెప్పండి. నన్నింత ప్రేమగా దగ్గరకి తీసుకున్న క్షణం జబ్బుచేసిన తర్వాత యెప్పుడయినా వుందా? మీ ప్రేమ కరువైతే నేనింక జీవించలేను. నన్ను దయచేసి అసహ్యించుకోకండి" దుఃఖంతో మరి మాట్లాడలేకపోయింది. "లేదు సావిత్రీ! లేదు. నిన్నింకెప్పుడూ కష్టపెట్టను. నిన్ను అనవసరంగా ఇకమీదట తిట్టను. నేను చాల మూర్ఖుణ్ని. ఎప్పటిమాదిరిగా నిన్ను ప్రేమతో చూసుకుంటాను. ఒకవేళ నీ ముఖం మామూలుగా కాకపోయినప్పటికీ నీమీద ప్రేమ సన్నగిలదు. మన జీవితంలో వసంతాలు తిరిగి తొంగి చూస్తాయి. ఇది ముమ్మాటికీ నిజం. నమ్ము నమ్ము సావిత్రీ! నమ్మి నన్ను క్షమించలేవా?" అని దీనంగా అడుగుతున్న భర్తకేసి ఆనందపారవశ్యంతో చూస్తూ తన సున్నితమయిన వ్రేళ్ళతో అతని పెదాలు మూసి భర్త కౌగిట్లోకి మరింత ఒదిగిపోయింది సావిత్రి.

...